


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 293, పేజీలు - 08

ఆదివారం, ఫిబ్రవరి 4, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam, Tirupati

## పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతో

# ఆపరేషన్ ఆకర్ష్

### - కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యూహం ఇదేనా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ప్రభుత్వం మారి దాదాపు రెండు నెలలు కావోస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యలో మాటల తూటాల వర్షం కొనసాగుతోంది. కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి సహా ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు వంటి వారు బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరుగుతున్నారు. తాజాగా ఇంద్రవెల్లి సభ నుంచి పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని సీఎం రేవంత్ రెడ్డి పూరించారు. మరోవైపు గులాబీ పార్టీ నుంచి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ట్రబుల్ షూటర్ హరీశ్ రావు, కవితలు హామీల అమలు పేరుతో టార్గెట్ చేస్తూనే ఉన్నారు. ఇటీవలే 17 పార్లమెంట్ నియోజకవర్గాల రివ్యూ పూర్తి చేసుకున్న గులాబీ పార్టీ ఇప్పుడు అసెంబ్లీ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తోంది. మరోవైపు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఫిబ్రవరి 17 తన పుట్టిన రోజు నుంచి పార్టీ కార్యకర్తలకు, ప్రజల మధ్యలోకి వస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. దీంతో ఫిబ్రవరి నెల నుంచి పాలిటిక్స్ హీట్ పీక్స్ లోకి చేరుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మధ్య మధ్యలో బీజేపీ పార్టీ తనదైన శైలిలో పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 10 నుంచి బీజేపీ తెలంగాణలో బస్ యాత్ర చేపడుతోంది.

జాతీయ అగ్రనేతలు పాల్గొనేలా కార్యక్రమాలు సిద్ధం చేస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపైన పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత దృష్ట్యా కమలం పార్టీ విమర్శలు ఎక్కుపెడుతూనే ఉంది. ఏది ఏమైనా తెలంగాణలో రాజకీయాలు పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సాగుతున్నాయి.



**ప్రభుత్వం నిజంగా పడిపోతుందా.. నిలబడుతుందా.?**

గత కొద్ది రోజులగా బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు చూస్తుంటే ఐదేళ్ల పాటు కాంగ్రెస్ గవర్నమెంట్ తెలంగాణలో నిలబడటం కష్టమే అన్న రీతిలో వ్యాఖ్యలు

6లో ▶

### కేజ్రీవాల్‌కి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్

## పోలీసుల నోటీసులు

### - బీజేపీ ఫిర్యాదుతో ఒక్కసారిగా అలజడి



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆప్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనడానికి ప్రయత్నిస్తోందని ఇటీవల సంచలన ఆరోపణలు చేశారు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్. ఈ ఆరోపణలపై నోటీసులు ఇచ్చేందుకు ఢిల్లీ పోలీస్ క్రైమ్ బ్రాంచ్ టీమ్ ఆయన ఇంటికి చేరుకుంది. కేజ్రీవాల్‌తో పాటు మంత్రి అతిషి ఇంటికి కూడా వెళ్లింది. అయితే కేజ్రీవాల్ ఆ నోటీసులను తిరస్కరించారు. క్రైమ్ బ్రాంచ్ టీమ్ వెళ్లిన సమయానికి మంత్రి అతిషి ఇంట్లో లేరని, ఆమెకి కూడా నోటీసులు అందలేదని తెలిసింది. కేజ్రీవాల్‌ని వ్యక్తిగతంగా కలిసి ఈ నోటీసులు ఇవ్వాలని అధికారులు భావించారు. అంతకు ముందు ఢిల్లీ బీజేపీ కేజ్రీవాల్ ఆరోపణలపై సీరియస్ అయింది. ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరాకి ఫిర్యాదు చేసింది. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. కొద్ది రోజులుగా బీజేపీ, ఆప్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్‌కి 5 సార్లు ఈడీ సమన్లు జారీ చేసింది. విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. కానీ కేజ్రీవాల్ 5 సార్లు విచారణకు హాజరు కాలేదు. కేవలం తమపై కుట్ర చేసి ఈ స్కామ్‌లో ఇరికిస్తున్నారంటూ కేజ్రీవాల్ మండి పడుతున్నారు. అరవింద్ కేజ్రీవాల్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఫిర్యాదు చేశాం. ఆయన అబద్ధాల వెనకున్న అసలు నిజాలన్నీ కచ్చితంగా బయటకు రావాలి. నోటికొచ్చినట్టు అబద్ధాలు ఆడి ఆ తరవాత విచారణ నుంచి తప్పించుకుంటానంటే కుదరదు అని ఢిల్లీ బీజేపీ చీఫ్

6లో ▶

## ఎవరి కోసం ఉచితాలు - లబ్ది పొందేదెవరు

8లో ▶

## గ్రామీణ ప్రజల్లా కాదు.. హైదరాబాదీలు తెలివైనోళ్లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయినా జీహెచ్ఎంసీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ జైత్రయాత్ర సాగించిందని చెప్పారు. కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి గెలిచిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన చూస్తే కాంగ్రెస్ పార్టీ పాలన అర్థం అవుతుందన్నారు. హైదరాబాదీ ఓటర్లు తెలివిగా అభివృద్ధికి ఓటేశారని చెప్పారు. గ్రామీణ ప్రజలు

6లో ▶

## తోడేళ్ల మధ్య జగన్ ఒంటరే

- దెందులూరు సభలో సీఎం జగన్ ఎమోషనల్ స్పీచ్
- రామయాణంలోని విలన్లంతా ఏపీలోనే ఉన్నారు
- మీ బిడ్డ ఒంటరి.. మీరే నాకు అండా దండ
- మీరు కృష్ణుడైతే నేను అర్జుడినని అన్న సీఎం
- తన కోసం ప్రజలు ఒక్కసారి ఆ బటన్ నొక్కాలన్న జగన్



**ఏలూరు (ప్రశ్న న్యూస్)** 14 ఏళ్లు సీఎంగా ఉండి కూడా చంద్రబాబు ఉద్ధరించింది ఏమీలేదంటూ సీఎం జగన్ విమర్శించారు. ఏ రోజూ పేదల అకౌంట్లోకి రూపాయి కూడా వేసింది లేదంటూ ఆరోపించారు. పేదల తరుపున నిలబడేది, వారికి అండగా ఉండేది వైసీపీ ప్రభుత్వమేనన్న జగన్ వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలను చీల్చి చెండాడాలంటూ దెందలూరు సిద్ధం సభ వేదికగా పిలుపునిచ్చారు. రామాయణం, మహాభారతంలో ఉన్న విలన్లందరూ మన రాష్ట్రంలో ఉన్నారన్న సీఎం తనపై పోరాటానికి ఇతర పార్టీల్లోని కోవర్టులు అంతా ఏకమవుతున్నారని విమర్శించారు. ఇక తానెప్పుడూ ఒంటరిని కాదని ప్రజలు, దేవుడే తనకు అండగా ఉంటారంటూ భావోద్వేగంగా ప్రసంగించారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో ప్రజలు కృష్ణుడు అయితే తనది అర్జునుడి పాత్రగా జగన్ అభివర్ణించారు. చంద్రబాబు, పవన్ నాన్ రెసిడెన్స్ పొలిటీషియన్లన్న జగన్ ఏపీ కోసం వారి చేసిందేమీలేదని అన్నారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నిరుపేదల కోసం ఏమైనా చేశారా అంటూ నిలదీశారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీల ద్వారా అవినీతి

6లో ▶

### త్వరలో రేవంత్

## మార్క్ బడ్జెట్

### - అన్ని నియోజకవర్గాలకు గుడ్ న్యూస్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఫిబ్రవరి ఎనిమిదో తేదీ నుండి తెలంగాణా బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నారని సమాచారం. అయితే ఈసారి తెలంగాణా ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్ లో రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గానికి శు భవార్త చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. లోక్సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో తెలంగాణలో తొలిసారి

6లో ▶

## నేడు తెలంగాణ కేబినెట్ భేటీ

### - కీలక నిర్ణయాలు తీసుకునే చాన్స్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మంత్రి వర్గం నేడు సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ భేటీలో త్వరలో శాసనసభలో ప్రవేశపెట్టబోయే ఓటాన్ అకౌంట్ బడ్జెట్ గురించి ప్రధానంగా చర్చించనున్నారు. గురువారం




మోడీ సర్కార్ ప్రతిపాదించిన బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎలాంటి ఆర్థిక సాయాలూ లేని సంగతి విదితమే. రాష్ట్ర విభజన హామీలు సైతం అటకెక్కాయి. బడ్జెట్ ఆధారంగా, అక్కడ కేటాయింపులపై అంచనా వేసుకుని రూపొందిస్తున్న ఓటాన్ అకౌంట్

6లో ▶

## ఎల్‌కే అద్వానీకి భారతరత్న


### - వెల్లడించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత దేశ అత్యున్నత పౌర పురస్కారం అయిన భారతరత్న దేశ మాజీ ఉప ప్రధాని, బీజేపీ సీనియర్ నేత 96 ఏళ్ల లాల్ కృష్ణ అద్వానీని వరించింది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఎల్‌కే అద్వానీ భారతరత్నకు ఎంపిక అవడం చాలా సంతోషంగా ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆయనకు భారతరత్న వరించడం పట్ల తాను అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. "ఎల్‌కే అద్వానీ జీకి భారతరత్న ఇవ్వనున్నారని

6లో ▶

## జగన్ ఇలాకాలో చంద్రబాబు కొత్త లెక్కలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికల రాజకీయం హోరా హోరీగా మారుతోంది. ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపిక కసరత్తు వేగవంతం చేసాయి. సీఎం జగన్ సొంత జిల్లా కడపలో ఈ సారి పట్టు సాధించాలని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. అటు ముఖ్యమంత్రి జగన్ తన పార్టీ సిట్టింగ్ ల్లో కొన్ని మార్పుల దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. షర్మిల ఇదే జిల్లా నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తారనే ప్రచారంతో ఇక్కడ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది.

### అభ్యర్థుల ఎంపిక

కడప జిల్లాలో 2019 ఎన్నికల్లో వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది.

6లో ▶

## 2.82 లక్షల ప్రజాపాలన దరఖాస్తుల తిరస్కరణ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అభయహస్తం పథకాలు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించింది. 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకు ప్రజాపాలన దరఖాస్తు స్వీకరించారు. జనవరి 17 నాటికి దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తయింది. వచ్చిన 1,09,01,255 దరఖాస్తులలో 2.82 లక్షల దరఖాస్తులను తిరస్కరించారు. వాటిని నకిలీవిగా గుర్తించి తిరస్కరించినట్లు అధికారులు పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తమ ఆధార్ కార్డ్ నంబర్, రేషన్ కార్డ్ నంబర్ ను నమోదు చేయలేదని వివరించారు. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తుల డేటాను విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు దరఖాస్తుదారులందరికీ న్యాయం చేయడానికి దరఖాస్తులను పునఃపరిశీలించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. మళ్లీ పరిశీలన తర్వాత కూడా డేటా మిస్సయిందని లేదా దరఖాస్తు డూప్లికేట్‌గా ఉందని ప్రభుత్వం గుర్తిస్తే, ఆ సమయంలో ప్రభుత్వం ఆ దరఖాస్తులను తిరస్కరించనున్నారు. ప్రజా పలానా అధికారిక వెబ్‌సైట్‌లో త్వరలో

6లో ▶



## బీఆర్ఎస్‌కు రాజయ్య రాం రాం

- పార్టీకి ఎంతో సేవ చేసినా సరైన గుర్తింపు రాలేదన్న రాజయ్య
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామని చెప్పడం సరికాదని వ్యాఖ్య
- గతంలో తాను 15 ఏళ్ల పాటు కాంగ్రెస్ లో ఉన్నానన్న రాజయ్య



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ తొలి డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఎంపీ టికెట్ విషయంలో తనకు పార్టీ హైకమాండ్ నుంచి ఎలాంటి హామీ రాకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురైన ఆయన బీఆర్ఎస్ ను వీడారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆయన రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ నెల 10న ఆయన కాంగ్రెస్ లో చేరే అవకాశం ఉంది. ఆయన రాజీనామాతో వరంగల్ లో రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉంది. ఈ సందర్భంగా తాటికొండ రాజయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో తాను అసంతృప్తితో ఉన్న మాట

6లో ▶

# డివిజన్ అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**- రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. సీసీ రోడ్డు పనులకు ఇరువైపులా ఉన్న ర్యాంపులను, అరువులను తొలగించి స్థానిక కాలనీవాసుల సౌలభ్యం కొరకు రోడ్డు వెడల్పుగా ఉండుటకై ర్యాంపులను, తొలగించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ రోడ్డు పనులను నాణ్యతతో నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, కేఎన్ రాములు, దాకయ్య గౌడ్, లీలానంద్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, శ్రీకాంత్ దేవులపల్లి, మహేందర్ సింగ్, నర్సింహా, దస్తగిర్, షైక్ రజాక్, నర్సింహా, సురేష్, గఫుర్, రియాజ్, ఉపేందర్, ముసలయ్య, రేణు, సాయి, సర్వేష్, దివ్య, నిరూప, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు సన్మానం

**- శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే గాంధీ**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పద్మ విభూషణ్ పురస్కారానికి ఎంపికైన విషయం తెలిసిందే, ఈ సందర్భంగా ఇవాళ శేరిలింగంపల్లి శాసనసభ్యుడు గాంధీ చలసాని వెంకటేశ్వర్ రావు, ఖమ్మం మహాజన సంఘ అధ్యక్షుడు రామారావు తదితరులు ఇవాళ వెంకయ్య నాయుడుని కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం పూల బోకే అందించి శాలువాతో సత్కరించారు.

# వన దేవతలను దర్శించుకున్న : మంత్రి సీతక్క

**మాల్యల సమ్మక్క, కొండాయి గ్రామం లోని గోవిందరాజుల నాగులమ్మ దేవాలయాలం**



**ఏటూరు నాగారం(ప్రశ్నన్యూస్)** మంత్రి మాట్లాడుతూ మేడారం మహా జాతర కు అందరినీ మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకుతున్నాం అని కోటి మందికి పైగా భక్తులు వచ్చే జన జాతర కు ప్రభుత్వం 105 కోట్ల రూపాయిలు కేటాయించి సలక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు. మేడారం జాతరకు వచ్చే రహదారుల పనుల దాదాపు పూర్తి అయ్యాయని, కొండాయి నుంచి ఊరాట్టం వచ్చే రహదారి విషయం అటవీ అధికారుల అనుమతి కొరకు మంత్రి కొండా సురేఖ తో చర్చించి తొందరలోనే అటవీ ఉన్నత అధికారులతో మాట్లాడి రహదారి పూర్తి చేస్తామని అన్నారు. జాతర పనుల విషయం లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని నాణ్యత లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్వాలిటీ కంట్రోల్ చేసిన తరువాతే బిల్లుల చెల్లింపు జరుగుతుందని తెలిపారు. వరదల సమయంలో కోండాయి మల్యాల దొడ్ల గ్రామాలు ముంపుకు గురి అయ్యాయి ఇక్కడి గ్రామాలను జాతర అనంతరం వరద ముంపు ప్రాంతాలను వేరే ప్రాంతాలకు తరలించడామా, గ్రామ చుట్టూ వరద రాకుండా కరకట్ట నిర్మించాలా విషయం పై ఇంజనీరింగ్ అధికారులతో పూర్తి నివేదిక తెప్పించి , ప్రత్యేక దృష్టి పెడతానని మంత్రి అన్నారు. అంతకుముందు దొడ్ల బిడ్జిని మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐ టి డి ఎ పి ఓ అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ఏటూరు నాగారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అధికారులు పాల్గొన్నారు.

# బిఎస్పి ములుగు జిల్లా ఉపాధ్యక్షునిగా గడ్డం బిక్షపతి గౌడ్



**ములుగు(ప్రశ్నన్యూస్)** బి ఎస్ పి ఉపాధ్యక్షునిగా గడ్డం బిక్షపతి గౌడ్ నీ ములుగు జిల్లా పార్టీ కార్యాలయం లో ప్రకటించారు. తదనంతరం గడ్డం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఇంత చక్కటి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కి నా ప్రత్యేక కృతజ్ఞతలు. ఏ రాజకీయ పార్టీ లో ఉన్న మా బి సి లను వాళ్ళ స్వార్థ రాజకీయాల కోసం వాడుకున్నారు తప్ప ఎక్కడ మాకు ఏ పార్టీ లో కూడా సముచిత స్థానం కల్పించలేదు బి సి లకు సరైన సముచిత స్థానం దక్కాలంటే అది ఒక బహుజన్ సమాజ్ పార్టీ తోనే సాధ్యం అని అన్నారు. ఇప్పటినుండి నాపై ఇంకా బాధ్యత పెరిగింది నేను ఎల్లవేళలా జనాల్లో మమేకమై జనాల సమస్యలపై పోరాడుతానని అన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ లో బిజెపి జెండా ఎగరడం ఖాయం

## పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి





**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని పట్టణంలోని రాంరెడ్డి కాంప్లెక్స్ లో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల నాయకుల సమావేశంలో నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ సమావేశానికి బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రపట్ల సునీల్ రెడ్డి అధ్యక్షత వహించగా ప్రారంభ ఉపన్యాసం బిజెపి జిల్లా ఇన్చార్జి రావుల రామనాథ్ ప్రారంభించారు అనంతరం ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గల్లీలో ఏ నాయకుడికైనా ఓటు వేస్తాం కానీ ఢిల్లీలో మాత్రం నరేంద్ర మోడీ గారే ఉండాలి అనే ఆలోచన ప్రతి ఒక్కరి మదిలో ఉందని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి సీటు గెలిచే స్థానంలో ఒకటిగా ఉందని అన్నారు అయోధ్యలో రామ మందిరం నిర్మాణం 350 సంవత్సరాల కళ అని ఆ కలను నెరవేర్చి హిందువులందరికీ దేశంలోనే కేంద్ర బిందువుగా ఉండే విధంగా రామ మందిర నిర్మాణం కేవలం మోడీ తోనే సాధ్యమైందని జమ్ము కాశ్మీర్ సమస్య ఆర్టికల్ 370 ని కూడా సునాయాసంగా పరిష్కరించారని మన భారతదేశంలోని ప్రతి ఒక్క మహిళ సోదరి మనులకు చట్టసభలలో 33% రిజర్వేషన్ కల్పించిన ఘనత మోడీ కి దక్కిందని దేశంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ముద్ర యోజన విశ్వకర్మ యోజన పథకం కింద ఎలాంటి పూచికత్తు లేకుండా లక్ష రూపాయల నుంచి 20 లక్షల వరకు ఉపాధి రుణాలు ఇచ్చి నిరుద్యోగులకు అదేవిధంగా వీధి వ్యాపారస్తు లకు ప్రోత్సాహ అందించి వారి ఉపాధికి తోడ్పడారని కిసాన్ సమాన్ యోజన పథకం కింద సంవత్సరానికి 6000 రూపాయల పెట్టుబడి సాయం అందించి రైతులకు ఆర్థిక భరోసాగా నిలిచారని దేశంలో రహదారులు బ్రిడ్జిల తోటి అనేక దేశాలతో కనెక్టివిటీ ఉండే విధంగా రైలు మార్గాలు హైవే రోడ్లను గ్రీన్ ఫీల్డ్ రోడ్లను నిర్మించారని ఇంకా అనేక పథకాలు యువకులకు విద్యార్థులకు మహిళలకు రైతులకు భరోసానిచ్చే పథకాలు అనేకం ప్రవేశపెట్టారని మళ్ళీ మళ్ళీ మోడీనే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రతి గ్రామంలో నూతన పంచాయతీ భవనాలు వైకుంఠధామాలు రైతు వేదికలు గ్రామాల్లో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచిత రేషన్ సమయంలో ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ ఇచ్చి కాపాడాడని ప్రపంచ దేశాలు సైతం భారత్ ను విశ్వ గురువుగా చూసే స్థాయికి నరేంద్ర మోడీ తీసుకువచ్చారని కేంద్రంలో నరేంద్ర మోడీ ని మరోసారి ప్రధానమంత్రి చేయడానికి ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త కృషి చేయాలని ఎన్నికల్లో నిర్వహించ వలసిన కార్యక్రమాల పై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ యొక్క బల్మూరి వనిత అమ రేందర్ రావు కందుల సంధ్యారాణి వడ్డేపల్లి రామచందర్ పెద్దపల్లి పార్లమెంట్ ఫుల్ టైమర్ స్వామి ఎన్ వెంకటేశ్వర్ గౌడ్ ఎం హనుమంత్

# దేశవ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలి .

**సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్.**



మంథని( ప్రశ్న న్యూస్ ) సిఐటియు ఆధ్వర్యంలో మంథని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎంకే హేమలత కి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన డిమాండ్ అయిన 1979 అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం 1996 భవన ఇతర నిర్మాణ కార్మికుల సమగ్ర కేంద్ర చట్టాలను రక్షించాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని నిర్మాణంలో ఇసుక, ఇటుక, సిమెంటు, స్టీల్, పెయింట్ తదితర ముడి సరుకుల ధరలను నియంత్రించాలని 1998 సెస్సు చట్టం నిధులను సమర్థవంతంగా వసూల్ చేయాలని అసెంబ్లీలో ప్రకటించిన ఒక్క లక్ష మోటార్ సైకిళ్లను కార్మికులకు ఇవ్వాలని కార్మికులకు ప్రమాద మరణానికి 10 లక్షల రూపాయలు, సహజ మరణానికి 5 లక్షల రూపాయలు, వివాహ కానుకలకు లక్ష రూపాయలు, ఇవ్వాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ ను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని వలస కార్మికులను గుర్తించి లేబర్ కార్డులు ఇవ్వాలని వెల్ఫేర్ బోర్డులో పేరు నమోదుకు రేషన్ కార్డు తప్పకుండా ఉండాలనే నిబంధనను ఎత్తివేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గడ్డం కిరణ్, ఇరుగు రాల ప్రసాద్ ఊట్ల శ్రీనివాస్, మారుతి, బావు రవి, తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి ఎంపీపీ ఆరేల్లి దేవక్క కొమురయ్య గౌడ్.

**పుట్ట మధును ఎద్దేవ్వ చేశారు.**




మంథని( ప్రశ్న న్యూస్) రామగిరి దొంగే దొంగా అన్నచందంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధు వ్యవహారిస్తున్నాడని రామగిరి ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ ఎద్దేవా చేశారుఈమేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. నిన్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పైన, కాంగ్రెస్ పార్టీ పైన చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మంథనిలో హత్యా రాజకీయాలు ప్రారంభించింది, హత్యా రాజకీయాలను ప్రోత్సహించిందే పుట్టమధు అనే విషయం మంథని ప్రాంత ప్రజలకే కాదు యావత్ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. లాయర్ దంపతులను మిట్ట మధ్యాన్నం నడిరోడ్డుపై అమానుషంగా హత్య చేయించిన విషయాన్ని ప్రక్కదారి పట్టించేందుకే నాకు ప్రాణభయం ఉందని నాటకాలు ఆడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని దొంగ ఏడ్పులు ఏడ్చినా, కల్లబొల్లి మాటలు ఎన్ని చెప్పినా మంథని ప్రాంత ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. గతంలో మా దంపతులను సైతం తీవ్ర భయభ్రాంతులకు గురి చేశాడని, లాయర్ దంపతులకు పట్టిన గతే మీకు పడుతుందని బెదిరింపులకు గురి చేశాడని గుర్తు చేశారు. నిన్న మంథనికి వచ్చి మాట్లాడిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు సైతం ఈ విషయంలో ఫిర్యాదు చేసినట్టు వివరించారు. సందర్భంలో అధికార పార్టీ నాయకులు మాకు అండగా నిలబడకున్నా. బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో మంత్రి శ్రీధర్ బాబు మాకు అండగా నిలబడ్డారని., అట్లాంటి వ్యక్తిపై నిరాధారంగ మాట్లాడితే ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరించారు ఇప్పటికైనా పుట్ట మధు, అతని అనుచరులు పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు.

# స్పెషల్ ఆఫీసర్ ను కలిసిన ఎంపిటిసి దొడ్డ గీతా రాణి బాలాజీ



మంథని( ప్రశ్న న్యూస్)అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీకినూతనంగా విచ్చేసిన స్పెషల్ ఆఫీసర్ సాముద్దీన్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన అడవి శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీత రాణి బాలాజీ వీరుతోపాటు మాజీ వార్డు సభ్యులు ఆకోజ్ అశోక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# లైన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య ప్రకృతి వైద్య & ఆక్యుపంక్చర్ హెల్త్ కేర్ సెంటర్ క్యాలెండర్ ఆవిష్కరణ



మంథని( ప్రశ్న న్యూస్) లైన్స్ క్లబ్ సెంటినరీ కాలని అధ్వర్యంలో డైరెక్టర్ డాక్టర్ శరణ్య గారి ప్రకృతి వైద్య ఆక్యుపంక్చర్ హెల్త్ కేర్ సెంటర్ క్యాలెండర్ అవిష్కరణ కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గా విచ్చేసిన మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైద్యం అనేది జీవన విధానం అని, ప్రాచీన కాలంలో మనిషి జీవితం ప్రకృతి తో మమేకమై ఉండేది కానీ ప్రస్తుతం కాలంలో ప్రకృతి విధ్వంసం అవడం వల్ల మానవ జీవితం ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రకృతి వైద్యం నేచురోపతి అచ్చ శరీరంలో అంతర్లీనంగా ఉండే, స్వస్థతను కలిగించే ఒక శక్తి యొక్క ఉనికిని గుర్తించి చేసే చికిత్సా విధానం.

ప్రకృతి వైద్యం అక్యుపంచర్ చికిత్స ద్వారా అతి తక్కువ ఖర్చుతో మందులు, ఆపరేషన్ అవసరం లేకుండా నడుము, వెన్నుముక, మెడ సయాటికా వంటి దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఇలాంటి గొప్ప వైద్యాన్ని సింగరేణి ప్రాంతంలో అందిస్తున్నందుకు డాక్టర్ శరణ్య ను అభినందిస్తూ రాబోయే రోజుల్లో ప్రకృతి వైద్యాన్ని మరింత విస్తరించి సామాన్యులకు అందుబాటులో ఉండేలా తీసుకురావాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోల్మూరి శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ గంట పద్మ, సింగరేణి లైజర్ ఆఫీసర్ గడ్డం గడ్డం శ్రావణ్ కుమార్, లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ ,సివిల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ బెల్లం శ్రీనివాస్, మేకల మారుతి, కళాధర్ రెడ్డి, తీగల శ్రీధర్, దోంతుల సురేష్, కల్వచర్ల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కోలిపాక సారయ్య పాల్గొన్నారు.

# జిజిహెచ్ లో జాతీయ మహిళా వైద్యుల దినోత్సవ సదస్సు

**- క్యాన్సర్ ను ప్రారంభ దశలో గుర్తించండి**

**- చికిత్స పొందండి, క్యాన్సర్ జయించండన్న డాక్టర్ ప్రతిమ రాజ్**





నిజామాబాద్( ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిజామాబాదులో నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిధి జిల్లా జడ్జి కే.సునీత,జిల్లా న్యాయ సేవ అధికారి (డి.యస్.ఎల్.ఎ ) పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ముందుగా మహిళా వైద్యులందరికీ జాతీయ మహిళా వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కాన్సర్ పై అవగాహన పెంచుకోవాలని , కాలానుగుణంగా క్రమం తప్పకుండా అన్ని రకాల పరిక్షలు చేయించుకోవాలని సూచించారు. అడగననే జిల్లా కోర్టు మహిళా ఉద్యోగులకు, జిల్లా ఫారెస్ట్ మహిళా ఉద్యోగులకు ఇక్కడ స్కాన్నింగ్ పరీక్షల ఏర్పాటు చేసినందుకు డా. ప్రతిమ రాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశం లో డాక్టర్ ప్రతిమ రాజ్ సూపరి%శీ%టెండెంట్ మాట్లాడుతూ ప్రపంచంలో అతి వేగంగా వ్యాపిస్తున్న మహమ్మారి ఈ క్యాన్సర్ వ్యాధి అని, ప్రతి 6 మరణాలలో 1 క్యాన్సర్ మరణం ఉంటుందని, ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో సగానికి పైగా క్యాన్సర్ మరణాలు ఉంటాయని మేధావుల అంచనా అని తెలియజేశారు. ఉదయంలేవడం, వ్యాయ మాలు చేసుకోవడం, దైనందిన పనులు ఎవరికీ వారే చేసుకోవడం వల్ల కూడా కొంత శారిరాక శ్రమ అవుతుంది అని సూచించారు. ఇక్కడికి వచ్చిన జిల్లా కోర్టు మహిళా ఉద్యోగులకు, జిల్లా ఫారెస్ట్ మహిళా ఉద్యోగులకు ,ఆసుపత్రి మహిళా సిబ్బందికి మామో గ్రాఫ్ ( దాదాపురూ. 3000/-) ,పాప్ స్మియర్( దాదాపురూ. 5000/-) పరీక్షలను ఉచింతగా నిర్వహిస్తున్నామన్నారు.క్యాన్సర్ పై అవగాహన కల్పించడం కోసం నిర్వహిస్తున్న క్యాన్సర్ దినోత్సవ%శీ%, సదస్సుల, రన్ లు క్యాన్సర్ రోగుల ను మానసికంగా దృఢపరచి క్యాన్సర్ ను జయించవచ్చు అని వారిలో నమ్మకాన్ని పెంచడానికి అని తెలియజేశారు. ఈ క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొంది క్యాన్సర్ ను జయించాలని సూచించారు. స్త్రీలలో గర్భాశయ, బ్రెస్ట్ క్యాన్సర్లను గుర్తించడానికి వారు తగిన పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. అలాగే పురుషులలో పొగాకు వలన ఎక్కువ సంభవిస్తుందని, అందుకే ధూమపాన నిషేధంతో క్యాన్సర్ను నివారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా. సరస్వతి, డా. పూర్ణిమ , డా. అనుపమ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేటీఆర్‌ను సన్మానించిన ఎన్ఎస్ఆర్



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) మల్కాజ్‌గిరి పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా శనివారం బహదూర్‌పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్‌లో జరిగిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కేటీఆర్‌ను భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా శాలువాతో ఘనంగా సన్మానించారు.

## “గ్లోబల్ ట్రీ లో యూఎస్ఏ, కెనడా స్టడీ ఎక్స్ పో “





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) విదేశీ విద్యపై ఆసక్తి ఉన్న విద్యార్థుల కోసం సికింద్రాబాద్ బేగంపేటలోని తాజ్ వివంతాలో గ్లోబల్ ట్రీ అధ్వర్యంలో యూఎస్ఏ ఆండ్ కెనడా స్టడీ ఎక్స్ పో 24 ఎడ్యుకేషన్ ఫెయిర్ జరిగింది. ఈ ఫెయిర్ లో అమెరికా, కెనడాకు చెందిన 100విశ్వవిద్యాలయాల ప్రతినిదులు పాల్గొనగా 700మంది విద్యార్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్లోబల్ ట్రీ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకులు శ్రీకర్ ఆలపాటి, శుభకర ఆలపాటిమాట్లాడుతూ విదేశాల్లో మెరుగైన విద్యావకాశాలు కల్పించడం కోసం 2006లో గ్లోబల్ ట్రీ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ను స్థాపించినట్లు తెలిపారు. దేశంలోని 20కి పైగా నగరాలలో కార్యాలయాలు ఏర్పాటు చేసి విదేశాల్లోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో ప్రవేశం కోసం అవగాహణ, మార్గదర్శకం కల్పించడం ద్వారా మంచి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సేవలను గాను అనేక అవార్డులను పొందడం కైవసం చేసుకున్నామని వెల్లడించారు.అలాగే పాశ్చాత్య దేశాల్లో విశ్వవిద్యాలయంలో ప్రవేశం కోసం అనుభవం ఉన్న “కన్సల్టెన్సీ సంస్థల” సేవలు ఉపయోగించుకోవాలని శ్రీకర్‌సూచించారు.ఎలాంటి అనుభవం లేని సంస్థల ద్వారా సేవలు పొందుతే విద్యార్థులు వారి విద్యాసంవత్సరం నష్ట పోవడంతో పాటు ఆర్థికంగా కూడా సమస్యలు తలెత్తుతాయి, అందుకని బంగారు భవిష్యత్తు కోసం పాశ్చాత్య దేశాలతో సత్సంబంధాలు కలిగిన”కన్సల్టెన్సీ నీ మాత్రమే ఎన్నుకుంటే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

# సురానా సైరన్ మోగింది, పేరులోనే “విజయం” ఉంది



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి పార్లమెంట్ కు పోటీ చేసేందుకు తెలంగాణ బిజెపి అభ్యర్థుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఆసక్తి ఉన్న నేతలు ఒక్కొక్కరు తెరమీదకు వస్తున్నారు. ఇప్పటికే విద్య సంస్థల ఛైర్మన్”మల్క కొమురయ్య” పేరు తెరమీదుకు వచ్చింది. తాజాగా జైన్ సమాజంలో సామాజిక సేవలు అందించే ప్రముఖ వ్యక్తి, ఎన్డీయేలో ప్రముఖులతో సత్సంబంధాలు కలిగిన “విజయ్ సురానా” తాను పోటీలో ఉన్నట్లు నిన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ నాల్గో వార్డులో బిజెపి కార్యాలయం ప్రారంభించి విలేకరుల సమావేశంలో ప్రకటించారు.తనకు కలిసివచ్చే అంశాలను మీడియా ముందుకు తీసుకువచ్చారు.ఇన్నాళ్లు వ్యాపారంలో ఉంటూ స్వచ్ఛంద సంస్థల ద్వారా సేవలు అందిస్తూ, అలాగే తాను బరువు బాధ్యతులు తీర్చుకుని రాజకీయాలతో ప్రజలకు మరింత ప్రజలకు సేవ చేసేందుకు సుముఖతను వ్యక్తం చేశారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో పుట్టి పెరిగినసురానా ప్రజలకు ప్రత్యేక్షంగా పరోక్షంగా సేవలు అందించామని వివరించారు. జైన్ కమ్యూనిటికి చెందిన విజయ్ సురాన తన మహవీర్ ఆసుపత్రిలో ట్రస్టులో కీలక భూమిక పాత్ర పోషిస్తున్నారు. డైయాబెటీస్ ల్యాబ్ సేవలను అందిస్తున్నారు. భారతీయ జనతా పార్టీలో తెరమీద కనిపించనవారు ఎందరో ఉన్నారు. పార్టీని పటిష్టం చేసేందుకు ఆర్థింకంగా సామాజికంగా బలపరుస్తూ పార్టీని బలోపేతం చేయడం అంత సులువు కాదు,కానీ విజయ్ సురాన మాత్రం రాష్ట్ర స్థాయి నేతలతో పాటు జాతీయ స్థాయి నేతల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం బీజేపీ నిర్వహించిన ఎగ్జిగ్యూటీవ్ మీటింగ్ ను నిర్వహించి, విజయవంతం చేసేన వారిలో విజయ్ సురాన కీలక పాత్ర నిర్వహించారు.అంటే తాను పార్టీ కోసం ఏ స్థాయిలో పనిచేశారో ఇట్టే అర్థం అవుతోంది.కాగా జైన్ కమ్యూనిటి బీజేపీతో కలిసి పనిచేసేందుకు ఎప్పడు ముందుంటారని వివరించారు.విజయ్ సురాన పుట్టిపెరిగింది కంటోన్మెంట్ నియోజికవర్గం, కాగా ఆయన రెండు తరాల పెద్దలు ఇక్కడేనివసించారు.స్థానికంగా మౌళిక సమస్యలు పూర్తి అవగాహన ఉందన్నారు.వ్యాపార రంగంలో దూసుకుపోతూనే, సమాజ సేవలో తమవంతు సహాయం చేస్తు వస్తున్నారు.ఆర్థికంగా వెనక్కి తగ్గకుండా సేవ కోసం ఖర్చు చేసే తత్వం విజయ్ సురాన సొంతం. జైన్ సమాజం తో కలిసి విద్యా, వైద్యం,ఆరోగ్యంతో పాటు పేదబడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి సేవలు అందిస్తున్నారు. రోటరీ క్లబ్ తోపాటు లైన్స్ క్లబ్ తో కలిసి పేదలకు అండగా నిలిచారు.ఇలా ఒకటి కాదు రెండు కాదు ఎన్నో ఉచిత శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతో మంది నిరుపేదలను ఆదుకున్న గొప్ప వ్యక్తి “సురానా”రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ పై విజయ్ సురాన దృష్టి సారించారు.దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం మల్కాజిగిరి, జనాభా 36 లక్షలు, కాగా ఉత్తర భారత దేశం నుండి ఈ నియోజికవర్గంలో నివసిస్తున్న జనం 3.6 లక్షల జనం ఓటర్లు తనకు కలిసివస్తుందని విజయ్ సురాన ధీమా వ్యక్తం చేశారు.మరో వైపు దేశవ్యాప్తాగం ప్రధాని మోడి హవా కొనసాగుతోందని, కేంద్రం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు ఆదరిస్తున్నారు. ఈ రెండు అంశాలు తన విజయంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పార్టీ టిక్కెట్ ఇస్తే గెలుస్తా నంటున్న విజయ్ సురాన..భారతీయ జనతా పార్టీ తనకు టిక్కెట్ కెటాయిస్తే మల్కాజిగిరి పార్లమెంట్ నియోజికవర్గం నుండి గెలిచి తీరుతాని వివరించారు విజయ.స్థానిక సమస్యల పై తనకు పూర్తి స్థాయిలో అవగాహన ఉందని తెలిపారు. స్థానికంగా 12 ఇండస్ట్రియల్ ఉన్నాయని వివరించారు. ఉపాధితో పాటు డ్రైనేజీ వ్యవస్థను పునరుద్దరించాల్సిన అవసరం ఉందన్నారు. తాగు నీటి కోసం వాటర్ పైప్ లైన్ అవసరం ఉందని, ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఇక మల్కాజిగిరి పార్లమెంట్ లో కంటోన్మెంట్ పెద్ద సమస్యగా మారింది. కంటోన్మెంట్ ను గ్రేటర్ లో కలిపి తీరుతామని స్పష్టం చేశారు. కంటోన్మెంట్ ను దాటి వెల్లేందుకు ప్రజలు సుదూరప్రాంతాల నుండి తిరిగి వెల్లాల్సి వస్తుందని గుర్తు చేశారు.దేశంలో ప్రతిష్టాత్మకమైన రామమందిర నిర్మాణం, శ్రీరాముడి ప్రాణప్రతిష్టతో బీజేపీకి ప్రజాదరణ పెరిగిందని వివరిచారు,రాబోయో పార్లమెంట్ ఎన్నికల్లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందన్నారు.దేశంలో మళ్లీ భారతీయ జనతా పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ప్రధానిగా నరేంద్ర మోడి పదవీబాధ్యతలు చేపడతారని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు విజయ్, ఉమేష్ ఖండల్ వాల్, అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం పై బిజెపి జెండా ఎగరడం ఖాయం: రామిడి వెంకట్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం పై బిజెపి జెండా ఎగరడం ఖాయమని మేడ్చల్ జిల్లా ట్రేడ్ కామర్స్ సెల్ కన్వీనర్ రామిడి వెంకట్ రెడ్డి అన్నారు. బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ మంత్రి ఈటెల రాజేందర్ కు మల్కాజిగిరి పార్లమెంటు టికెట్టు అధిష్టానం కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఈటెల రాజేందర్ కు మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్టు కేటాయించాలని ఇప్పటికే కార్యకర్తలు కోరుతున్నారని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్న ఈటెల రాజేందర్ ను పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి నుంచి గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న నాయకుడు కష్టసుఖాల్లో ప్రజలకు నేనున్నానని భరోసా కల్పించే నాయకుడు, పార్టీ అధిష్టానం ఈటెల రాజేందర్ కు టికెట్ ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఇప్పటికే పార్లమెంటు నియోజకవర్గం లో పార్టీలకతీతంగా నాయకులు ఈటెల రాజేందర్ తో మాట్లాడుతున్నారని పార్టీలకతీతంగా పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఈటెల రాజేందర్ ను గెలిపించుకుంటామని నాయకులు భరోసా ఇస్తున్నారు.

## నూతన జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణ స్తలాన్ని పరిశీలించిన ఇన్స్పెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ రమేష్

**ప్రాంగణ పరిసరాలను స్వయంగా చూపించి**

**మ్యాప్స్ ద్వారా వివరించిన జిల్లా ఎస్పీ**



ములుగు(ప్రశ్న న్యూస్) శత్రు దుర్భేద్యంగా జిల్లా పోలీస్ కార్యాలయ నిర్మాణానికి పటిష్ట ప్రణాళిక రూపొందించిన జిల్లా ఎస్పి శబరిష్. సిబ్బందికి ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ములుగు జిల్లాలో నూతన పోలీస్ కార్యాలయం నిర్మించడానికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజంగ్ డైరెక్టర్ రమేష్ గట్టమ్మ దేవాలయ పరిసరాలలో పోలీస్ శాఖకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వెంట ఉండి స్థలాల హద్దులను చూపించారు అనంతరం డిపిఓ కార్యాలయం,పరేడ్ గ్రౌండ్, సిబ్బంది వసతి గృహాల నిర్మాణ



నమూనాలను అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, చీఫ్ ఇంజనీర్ తులసిధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాజా అబ్దుల్ అజీజ్, డి.ఎస్.పి డి సుమని నాయక్ 5 వ బట్టలియన్ అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్ కుమార్ ఎస్ ఐ ములుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ విజయోత్సవ సభను జయప్రదం చేయండి: ముస్తాక్




ఉప్పల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ఉప్పల్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు, అభిమానులకు, ధన్యవాదాలు, తెలుపుకుంటున్నామని నేడు మల్లాపూర్ లో ని వి ఎన్ ఆర్ గార్డెన్ 1లో ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డిని గెలిపించిన సందర్భంగా ఏర్పాటుచేసిన విజయోత్సవ సభ కు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నార ని రామంతపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముస్తాక్ తెలిపారు. ఉప్పల్ నియోజవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, బి ఎల్ ఆర్ అభిమానులు అందరూ ఈ యొక్క విజయోత్సవ సభలో పాల్గొని విజయవంతం చేయాలని ముస్తాక్ కోరారు.

## కుష్టి వ్యాధి నిర్మూలన. కార్యక్రమం



వాజేడు (ప్రశ్న న్యూస్ )వాజేడు మండలంలోని మురుమూరు గ్రామపంచాయతీ ప్రగల్లపల్లిలో పంచాయతీ ఆఫీస్ వద్ద మాజీ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు కుష్టి వ్యాధి పట్ల అవగాహన కల్పించడం జరిగింది పంచాయతీ కార్యాలయం నుండిఎం పి పి ఎస్ స్కూలు నందు పిల్లలతో ప్రతిజ్ఞ చేయించి కుష్టి వ్యాధి పట్ల అవగాహన కల్పించివ్యాధి సోకినవ్వా వారిని దూరం ఉంచకుండా వారితో మానసిక స్త్వైరత్వం నింపి చికిత్స పొందే విధంగా ప్రోత్సహించాలని తెలిపారుశరీరంలో రాగి రంగు మచ్చలను గుర్తిస్తే అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు30.01.24. నుండి13.2.24. వరకు గ్రామపంచాయతీలో అవగాహన కార్యక్రమం గ్రామంలో సర్వేలు నిర్వర్తించాలని తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కోటేశ్వరరావుడిపిఎమ్ఓ. జై రాజు . హెల్త్ సూపర్వైజర్. కోటిరెడ్డిస్కూల్ హెచ్ఎం. వాసం సు దేశ్అంగన్వాడి టీచర్లు. ఝాన్సీ మరియు కళావతిఏఎన్ఎం. కన్యాకుమారి ఆశా కార్యకర్తలుఅరుణ. కాంత. కన్నమ్మ. ముత్తమ్మ. జానకి .ప్రసన్న. పాల్గొనడం జరిగింది.

## యాదాద్రిలో వ్యాపార సముదాయ పత్రాలను అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా యదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి లో షాపులు కోల్పోయిన బాధితులకు న్యూ బస్టాండ్ వద్ద నిర్మంచిన షాపులకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి లో షాపులు కోల్పోయిన వారికి పత్రాలు ఇవ్వటం శు భపరిణామం అన్నారు.మిగిలిన వారికి తొందర్లనే పత్రాలు ఇస్తామన్నారు.షాపుల్లో మిగిలిన సౌకర్యలు ఏర్పాటు చేసి షాపులు ప్రారంభం చేసుకుందామన్నారు.

# ఎల్.కె.అద్వానీ కి భారతరత్న ఇవ్వడం గర్వకారణం: గడ్డం సాయికిరణ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు అయోధ్య రామ మందిర నిర్మాణం చేపట్టాలని బస్సు యాత్ర చేపట్టి ఎన్ని అడ్డంకులు వచ్చినా రామ మందిర నిర్మాణంలో తాను ప్రత్యేక శ్రద్ధ చూపించి భారతీయ జనతా పార్టీని దేశంలో రాష్ట్రంలో బలోపేతం చేయడంలో అద్వానీ పాత్ర ఎంతగానో ఉందని భారత జాతి గర్వించదగ్గ భారతరత్న బిరుదును అద్వానీ పేరు ప్రకటించడం ఎంతో సంతోషమని ఉప్పల్ నియోజకవర్గం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో కుటుంబ పాలనకు తావు లేదని, భారతీయ జనతా పార్టీ లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అనడానికి అద్వానీ కి భారతరత్న బిరుదు ఇవ్వడం కారణమని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో కెల్లా నెంబర్ వన్ స్థానంలో తీసుకపోవడం భారతీయుల మందరం గర్వించదగ్గ విషయమని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అత్యధిక పార్లమెంటు స్థానాలు గెలుచుకోవడం ఖాయమని, మల్కాజిగిరి పార్లమెంటు స్థానం పై బిజెపి జెండాను ఎగరవేయడం ఖాయమని ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ అన్నారు.

# నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం

**మేడారం జాతర ను ప్రతిష్టత్మకంగా నిర్వహించాలి: ఎస్ పి శబరిష్**

**మల్టీ జోన్ ఐ జి తరుణ్ జోషి**




మేడారం(ప్రశ్న న్యూస్)సమ్మక్క సారక్క మేడారం జాతర కు కోట్ల లో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాతర సజావుగా సాగేలా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుండి విచ్చేసిన పోలీస్ అధికారులతో సమావేశ%శీ%. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్టీ జోన్ ఐ జి తరుణ్ జోషి మాట్లాడుతూ గత జాతర లో ట్రాఫిక్ విభాగనికి ఇంచార్జ్ గా పనిచేసిన అనుభవం ఉందని, జాతరలో ముఖ్యమైన విభాగం ట్రాఫిక్ నిర్వహణ మాత్రమే అని అందరు అధికారులు గుర్తుంచుకోవాల్సింది ఒకటే ట్రాఫిక్ మంత్ర రోడ్ మీద వాహనం ఆగిందంటే అది ట్రాఫిక్ రద్దీ లేదా ట్రాఫిక్ జాం కు అర్థం కాబట్టి పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో రూట్



పెట్రోలింగ్ నిర్వహించాలని దారి పొడవున ఎక్కడ కూడా వాహనాలు ఆగకుండా చూడాలని, అనుకోని విధంగా వాహనం చెడిపోతే పక్కకు లాగడానికి 2%ఎ% కి ఒక టౌయింగ్ వాహనం, జె సి బి ఏర్పాటు చేయాలనీ,సూదురాల నుండి భక్తులు విచ్చేస్తారు కనుక ప్రతి ఒక్క పోలీస్ భక్తులతో ఓపికతో ప్రేమతో సానుకూలంగా స్పందించాలని పస్రా నుండి మేడారం వరకు ఎక్కడ కూడా వాహనాల రద్దీ ఏర్పడకూడదని తెలియచేసారు. జిల్లా ఎస్పీ శబరిష్ ఉన్నత అధికారులకు అధికారులకు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా జాతర పనులపై స్పష్టమైన వివరణను అందించారు. రిసెప్షన్ డ్యూటీస్ ట్రాఫిక్ నిర్వహణ లో రూట్ మొబైల్ పార్టీస్,ప్రతి 4 కిలోమీటర్లకు పోలీస్ ఔటపోస్ట్.సైన్ బోర్డ్స్ రద్దీ నిర్వహణ విఐపి వివిఐపి ల భద్రత సీసీటీవీ పర్యవేక్షణ.మీడియా మరియు వి ఐ పి పాసులు వంటి అంశాలపై సిబ్బందికి మార్గదర్శకాలను వివరించారు.అనంతరం ఐ జి నోడల్ అధికారులతో వివిధ పార్కింగ్ ప్రదేశాలను సందర్శించి తగు సూచనలను అందించి ఎవరికి కేటాయించాబడిన సెక్టర్స్ ని వాళ్ళు భౌతికంగా సందర్శించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో ములుగు భూపాలపల్లి ఖమ్మం కరీంనగర్ ఉమ్మడి వరంగల్ జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రియాంక వస్తే నల్లబెలూన్లు ఎగరేస్తాం





## - ఎమ్మెల్సీ కవిత హెచ్చరిక

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజాధానాన్ని వృధా చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ప్రభుత్వ కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకా గాంధీని ఆహ్వానిస్తే నల్లబుగ్గలు ఎగరేసి నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. ఏ హోదాలో అధికారిక కార్యక్రమాలకు ప్రియాంకా గాంధీని పిలుస్తారని ప్రశ్నించారు. జారా?ండ్ ఎమ్మెల్యేల క్యాంపు కోసం కాంగ్రెస్ పార్టీ ఖర్చు చేస్తుందా లేదా ప్రభుత్వ నిధులు ఖర్చు చేస్తున్నారా అన్నది చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ లోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడారు.

### - జై తెలంగాణ అనని రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే రేవంత్ రెడ్డి సోనియా గాంధీ కాళ్లు మొక్కరే తప్పా జై తెలంగాణ అని అనలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనలో సామాజిక ధృక్కోణం కొరవడిందని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి గానూ తక్షణమే కులగణన చేపట్టే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తెల్లారిలేస్తే కేసీఆర్ కుటుంబంపై ఏడ్చే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో 22 కుటుంబాలకు చెందిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. పార్టీ సభకు ప్రభుత్వ నిధులు ఎందుకు వాడుతున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హెలికాప్టర్ లో వెళ్లి పార్టీ సభలో పాల్గొనడం ఏంటని అడిగారు. సభకు పెట్టిన ఖర్చు ఎంత ? వసతులు వాడుకున్నందుకు ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ డబ్బు చెల్లించిందా అని చెప్పాలని సూచించారు.

### - తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు క్షమాపణ చెప్పాలి

కాంగ్రెస్ పార్టీ వాళ్ల ఇప్పటికైనా తప్పులు తెలుసుకొని ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబ సభ్యులకు క్షమాపణలు చెప్పడం మంచి పరిణామమని, తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబ సభ్యులకు కూడా సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చెప్పట్టినా అమరవీరులకు క్షమాపణలు చెప్పి మొదలుపెట్టాలని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ముఠామెస్త్రీలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 500కు గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పిన హామీని అమలు చేయడానికి ప్రభుత్వపరంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంకా గాంధీని ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని తెలిపారు. ఏ హోదాలో ప్రియాంకా గాంధీని పిలుస్తారని ప్రశ్నించారు. "ఆమె కనీసం దేశంలో ఏ ఒక్క గ్రామం నుంచి అయినా సర్పంచ్ గా గెలిచిందా ? ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా గెలిచారా ? రాష్ట్రంలో ఏ ప్రోటోకాల్ లో అయినా ఉందా ఆమె ? మీ పార్టీకి చెందిన ముఖ్యనాయకురాలైతే ఇంటికి పిలుచుకొని మీ మనువడికి ఆశీర్వాదం ఇప్పించుకోండి. తెలంగాణకు వచ్చిన ఆడబిడ్డ కాబట్టి చీరసారె పెట్టి సాదరంగా సాగనంపండి. కానీ ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రియాంకా గాంధీని పిలుస్తామంటే తప్పకుండా నల్లబుగ్గలు ఎగరేసి నిరసన తెలియజేస్తాం" అని హెచ్చరించారు.

### - కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేతలే పడగొడతారు

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని తాము పడగొట్టాల్సిన అవసరం లేదని, ఆ పార్టీ నాయకులే పడగొడుతారని స్పష్టం చేశారు. అద్దంకి దయాకర్ కు సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం వెనక్కితీసుకునేలా ఒత్తిడి చేసిన నల్గొండ నాయకులు ఎవరన్నది అందరికీ తెలుసునని, కాబట్టి అదే నల్గొండ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులే పడగొడుతారని అన్నారు. ఇవాళ ఒక ముఖ్యమంత్రి ఉండడం రేపొక ముఖ్యమంత్రి ఉండడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని విమర్శించారు. ప్రజలు తమను ప్రతిపక్షంలో ఉండమన్నారని, తాము ప్రతిపక్షంలో ఉంటామని తేల్చిచెప్పారు.ప్రజల వద్దకే పాలన వెళ్లాలని బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త జిల్లాలను, మండలాలను, గ్రామాలను ఏర్పాటు చేసిందని, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని, ఇలా పరిపాలన వికేంద్రీకరణ కోసం తాము చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కేంద్రీకృతం జరగాలని కోరుకుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఉన్న అపారమైన రాజకీయ అనుభవంతో ఆయన తీసుకున్న నిర్ణయాలను విమర్శించిన కాంగ్రెస్ పార్టీ ఇవాళ ఆయన బాటలోకి రావడం చాలా సంతోషమన్నారు.

### - జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారా లేదా ?

అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని, కాబట్టి పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేస్తారా లేదా అన్నది సుత్తి లేకుండా సూటిగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 11లోగా సానూకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో గత కొన్ని రోజులుగా మంత్రులు, ముఖ్యంగా పొన్నం ప్రభాకర్ తనను విమర్శిస్తున్నారని, కానీ తమ డిమాండ్ వల్ల అత్యధికంగా లాభం పొందేది పొన్నం ప్రభాకరేనని స్పష్టం చేశారు. తక్షణమే కులగణన చేపట్టే ప్రక్రియ మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, బడ్జెట్ ప్రవేశపెట్టి రెండు రోజులు గడుస్తున్నా స్పందించకపోవడం దారుణమన్నారు.

### - పార్టీ నిర్ణయిస్తే నిజామాబాద్ ఎంపీగా పోటీ

నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసే అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్సీ కవిత సమాధానమిస్తూ పార్టీ ఎలా నిర్ణయిస్తే అలా అని వ్యాఖ్యానించారు. తమది కాంగ్రెస్ పార్టీలా కాదని, క్రమశిక్షణ కలిగిన బీఆర్ఎస్ పార్టీలో తమకు తాము ప్రకటించుకోబోమని, పార్టీ నిర్ణయిస్తుందని అన్నారు.

# హిందూ సనాతన ధర్మపరిరక్షణలో టీటీడీ ముందంజ

**- అనుగ్రహభాషణంలో స్వామిజీల ఉద్ఘాటన**

**తిరుమల :** తిరుమల ఆస్థాన మండపంలో టీటీడీ నిర్వహిస్తున్న మూడు రోజుల ధార్మిక సదస్సులో మొదటి రోజైన శనివారం పలు ప్రాంతాల నుండి 25 మంది స్వామిజీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామిజీలు అనుగ్రహ భాషణం చేస్తూ సనాతన హైందవ ధర్మ పరిరక్షణలో టీటీడీ ముందంజలో ఉందని, భవిష్యత్తులోనూ దీన్ని కొనసాగిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. స్వామిజీలు అనుగ్రహభాషణం వివరాలు ఇలా ఉన్నాయి.

### విద్యాశ్రీశ తీర్థ స్వామి :

సనాతన హిందూ ధర్మ పరిరక్షణ, వ్యాప్తిలో టీటీడీ దేశంలోనే ముందుంది. టీటీడీ ఛైర్మన్ శ్రీ భూమన కరుణాకర రెడ్డిని అభినందిస్తున్నా. హిందూ ధర్మ ప్రచారానికి ఆయన గతంలోను, ప్రస్తుతం అంకితభావంతో సేవలందిస్తున్నారు. అదేవిధంగా అఖండ సుందరకాండ, గీతాపారాయణం మొదలైన పారాయణాలతో యువతలో భక్తిని పునరుజ్జీవింప చేసేందుకు టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారు.

### శుశ్రుతానంద మాతాజీ

సనాతన హిందూ ధర్మ ప్రచారం కోసం మరిన్ని ధార్మిక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు టీటీడీ ఛైర్మన్, ఈవోల నిబద్ధత, అంకితభావాన్ని అభినందిస్తున్నాం. ఈ కార్యక్రమాలు ప్రతి మూలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నా.

### స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి

టీటీడీ ధార్మిక కార్యక్రమాలు యువతలో ధార్మిక ఉత్సాహాన్ని నింపి సన్మార్గం వైపు నడిపిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో టీటీడీపై వస్తున్న అవాస్తవాలతో కూడిన విమర్శలను ఎస్విబిసి ధార్మిక కార్యక్రమాల ద్వారా టీటీడీ విజయవంతంగా తిప్పి కొడుతోంది. గో సంరక్షణ కార్యక్రమాలు చక్కగా ఉన్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా తన అధికారిక నివాసంలో గోశాలను నిర్మించి గోసంరక్షణ కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయం. ధార్మిక కార్యక్రమాలకు కూడా టీటీడీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను వినియోగించాలి.

### శివ దర్శనం మాతాజీ

సమాజంలో శత్రుత్వాలు, ఒడిదుడుకులు ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరిలో సనాతన హిందూ భావాలను బయటకు తీసుకురావడానికి ధార్మిక కార్యక్రమాలు చాలా అవసరం. పాఠశాల, కళాశాల స్థాయిలో సిలబస్‌లో ధార్మిక విషయాలను జోడించాలి. గతంలో శుభప్రదం నిర్వహించేవారు. విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించేందుకు దీన్ని పునఃప్రారంభించాలి.

### దేవనాథ రామానుజ జీయర్ స్వామిజీ

తిరుమల దివ్యక్షేత్రంలో ధ్యాన మందిరాలు ఏర్పాటు చేయాలి. ఎస్వీబీసీ యూట్యూబ్ ఛానల్ ద్వారా ధార్మిక కార్యక్రమాలను సమాజంలోకి తీసుకెళ్లాలి. విద్యార్థులు, యువత, మహిళల్లో దాతృత్వం పెంచేలా చర్యలు తీసుకోవాలి. శ్రీవారి సేవ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేయాలి.

### స్వస్వరూపానందగిరి స్వామి

తిరుమల తరహాలో గోవిందనామ స్మరణను తిరుపతి, శ్రీనివాస మంగాపురం, తిరుచానూరు, రేణిగుంట, చంద్రగిరి ప్రాంతాల్లో వినిపించాలి.

### శ్రీ రామచంద్ర రామానుజ జీయర్

టీటీడీ ద్వారా ఎన్నో మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ద్రావిడ వేదాన్ని కూడా ప్రోత్సహించాలి.

### విశ్వయోగి విశ్వంజీ

భారతదేశం త్వరలో ప్రపంచంలోనే శక్తివంతం అవుతుంది. తిరుమల నుంచి సనాతన ధర్మాన్ని ప్రపంచానికి టీటీడీ అందించాలి.

# సిద్ధం బహిరంగ సభకు వైకాపా నేతలు సిద్ధం కండి

**- పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి పిలుపు**

**అన్నమయ్య** పీలేరు నియోజకవర్గం, కంభంవారి పల్లి మండలం,వగళ్ళలో సిద్ధం బహిరంగ సభకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి తెలిపారు. వగళ్ళలో నిర్వహించిన సభలో కార్యకర్తలతో మాట్లాడుతూ.. అనంతపురంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హాజరయ్యే సిద్ధం సభకు మనందరం బయలుదేరి వెళ్ళాలి అని తెలిపారు. 2024 ఎన్నికలు కష్టమేమీ కాదు, కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దన్నారు. పొరపాటున చంద్రబాబు అధికారంలోకి వస్తే పరిపాలనా వ్యవస్థలు కుప్పం లా కూలి పోతాయన్నారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద వైకాపా కార్యకర్తలకు అప్రమత్తంగా వుండాలి. ద మంది తక్కువ లేకుండా వైకాపా కార్యకర్తలు పోలింగ్ బూత్ వద్ద పర్యవేక్షించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. వైకాపా కార్యకర్తలు, అభిమానులందరూ ఉదయం 7-9 గంటల లోపే ఓట్లు వేసేలా ఓటర్లను చైతన్యం చేయాలని, మన ప్రభుత్వం అధికారంలో వుంటేనే మనం ఏవిధమైన సమస్యలైనా పరిష్కరించుకోవచ్చు అన్నారు.

శాసన సభ్యులు గెలిస్తేనే వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని, తెలుగుదేశం పార్టీ వారు కూడా తీవ్రంగా కృషి చేస్తున్నారని ఇప్పుడే మన యంత్రాంగం అంతా అప్రమత్తంగా వుండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతపురంలో ముఖ్యమంత్రి నిర్వహించే సిద్ధం సభకు మన నియోజకవర్గము నుంచి ప్రతి ఒక్క కార్యకర్త వచ్చేలా చేసే బాధ్యత ప్రతి ఒక్క వైయస్సార్సీపి నాయకుడు తీసిఒక్కోవాల్సిందిగా పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి సభలో తెలిపారు.

# మున్సిపల్ ఛైర్ పర్సన్‌పై నెగ్గిన అవిశ్వాసం

**పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత పై వార్డ్ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేశారు... జిల్లా కలెక్టర్ వార్డు సభ్యులకు నోటీసులు పంపి శనవారం ఉదయం సమావేశం నిర్వహించి చేతులు ఎత్తే పద్ధతిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

రిఔ మొత్తం 15 మంది వార్డు సభ్యులకు గాను ఒకరు మృతి చెందగా, చైర్ పర్సన్ గైర్హాజరయ్యారు. 12 మంది వార్డు కౌన్సిలర్లు సమావేశానికి హాజరై మొత్తం మంది అవిశ్వాసానికి అనుకూలంగా చేతులెత్తారు. దీంతో అవిశ్వాసం నెగ్గినట్లుగా ఆర్డీవో మధుమోహన్ ప్రకటించారు... ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చైర్మన్ ఎన్నిక తేదీని ప్రకటించనున్నట్లు ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ , మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బిరుదు సమత కృష్ణ , వార్డు కౌన్సిలర్లు ఉన్నారు.

# రైతుభరోసా కేంద్రం హెల్త్ క్లినిక్‌లు ప్రారంభం



**బేతంచర్ల** మండల పరిధిలోని ఎం పెండకల్ గ్రామంలో వైయస్సార్ రైతు భరోసా కేంద్రం వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను శనివారం ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ మన గ్రామంలోనే రైతులకు కావలసిన భూమి మందులు భూసార పరీక్షలు మన రైతు భరోసా కేంద్రంలోని అందుబాటులో ఉంటాయని వారన్నారు అలాగే హెల్త్ క్లినిక్ సెంటర్లో చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న మన గ్రామంలోనే హెల్త్ క్లీన్ సెంటర్లో చూయించుకొచ్చని వారన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామక్క, వేర్ హౌస్ డైరెక్టర్ బాబు రెడ్డి, ఉర్దూ అక్కడమిక్ డైరెక్టర్ ముర్తుజవలి, నాయకులు మురళీధర్ రెడ్డి, పరమేష్, గోపాల్ రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివాదాలకు కేరాఫ్ పూనమ్ పాండే



చనిపోయానంటూ చెప్పి వార్తల్లో ఉండడం ఒక్క పూనమ్ పాండేకు మాత్రమే చెల్లింది. వివాదాస్పద నటి పూనమ్ పాండే చనిపోలేదని, బతికే వున్నానని ఒక ప్రకటనలో చెప్పింది. సర్వైకల్ క్యాన్సర్ తో పూనమ్ పాండే చనిపోయిందని ఒక పోస్ట్ పెట్టిన సంగతి అందరికీ తెలిసిందే. ఆమె అంత పెద్ద పేరున్న నటి కాకపోయినా, వివాదాలతో ఎక్కువగా వార్తలో వున్న నటి. ఆమె క్యాన్సర్ తో చనిపోయింది అనే వార్త విని కొంతమంది సెలెబ్రిటీలు సంతాపం తెలియచేసారు. ఈరోజు ఆమె మళ్ళీ నేను బతికున్నాను అంటూ ఇంకో పోస్ట్ పెట్టి, ఇదంతా సర్వైకల్ క్యాన్సర్ మీద ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి అని చెప్పింది. ఆమె చేసిన పనికి నెటిజన్స్ నుండి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇదంతా ఒక చీప్ పబ్లిసిటీ అని నెటిజన్స్ ఆమెని ట్రోల్ చేస్తున్నారు. సర్వైకల్ క్యాన్సర్ మీద అవగాహన పెంచడం మంచిదే కానీ, ఇలా చీప్ పబ్లిసిటీ తో మాత్రం కాదు అని అంటున్నారు. పూనమ్ పాండే జీవితంలో ఇది కూడా ఇంకో వివాదంగా మిగిలి పోనుంది. ఆమెకి ఇప్పుడు సినిమా ఛాన్సులు లేవు, పేరు కూడా రావటం లేదు, అందుకని మళ్ళీ వైరల్ కావటానికి ఇదొక్కటే మార్గం అని ఈ సర్వైకల్ క్యాన్సర్ ని ఎంచుకొని చనిపోయినట్టుగా నాటకం ఆడింది అని అంటున్నారు. 2011లో భారతదేశం ప్రపంచ క్రికెట్ కప్ ని గెలిస్తే తాను నగ్నంగా స్టేడియంలో తిరుగుతానని ప్రకటించింది. అప్పుడు ఆమె వార్తల్లో వుంది వివాదంగా మారింది. ఆ మరుసటి సంవత్సరం ఐపీల్ జట్టు కొలకత్తా నైట్ రైడర్స్ జట్టు ఐపీల్ ట్రోఫీని గెలుచుకుంటే, అప్పుడు పూనమ్ పాండే సామజిక మాధ్యమంలో నగ్నంగా వున్న ఫోటో పెట్టి మళ్ళీ వివాదంలోకి ఎక్కింది. తన వైవాహిక జీవితం గురించి కూడా వివాదం రేపింది. తాను డేటింగ్ చేసిన అబ్బాయినే పెళ్లిచేసుకుంది, పెళ్ళైన కొన్నిరోజులకే అతనిమీద గృహ హింస నేరం పెట్టింది, మళ్ళీ అతనితో కలిసిపోయింది. తన పేరు మీద ఒక యాప్ ని విడుదల చేసింది, మళ్ళీ ఆ యాప్ ని డిలీట్ చేసింది. ఇలా ఎప్పుడూ వివాదంలో వుండే పూనమ్ పాండే ఈసారి ఈ సర్వైకల్ క్యాన్సర్ పేరుమీద చనిపోయినట్టుగా నిన్న లేదు బతికే వున్నాను అని ఈరోజు అంటూ ఇంకో వివాదం సృష్టించింది. ఇప్పటివరకు ఈమె జీవితం అంతా ఇలా వివాదాలతో సాగుతూ ఉండటం ఆశ్చర్యకరమైన అంశం.

## ఆదిపర్వంలో మంచులక్ష్మి
# నట విశ్వరూపం



సంజీవ్ మేగోటి దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'ఆదిపర్వం', ఇందులో మంచు లక్ష్మి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ఐదు భాషల్లో నిర్మాణం జరుపుకుంటోంది. ఇది ఒక పీరియడ్ డ్రామా, కథా నేపధ్యం **1974** నుంచి **1992** మధ్య జరిగే కథ. ఈ సినిమాకి గ్రాఫిక్స్ వర్క్ చాలా అవసరమని అవి హైలైట్ గా నిలుస్తుందని చిత్ర నిర్వాహకులు చెపుతున్నారు. 'అమ్మోరు', 'అరుంధతి' చిత్రాల మాదిరిగా హై టెన్షన్ యాక్షన్ ఫిలింగా దక్షిణ భారతదేశంలోని అన్ని భాషలతోపాటు హిందీలో కూడా సిద్ధం అవుతోందని తెలిపారు. ఈ సినిమాలో నాగలాపురం నాగమ్మగా మంచులక్ష్మి నటవిశ్వరూపం చూడవచ్చని దర్శకుడు సంజీవ్ మేగోటి తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఘంటా శ్రీనివాస్ రావు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో మంచు లక్ష్మి పాత్ర చాలా గొప్పగా ఉంటుందని అతను చెప్పారు. ఆమెతో పాటు ఆదిత్య ఓం, ఎస్తర్ నొరోన్హా, శ్రీజిత ఘోష్, ఇంకా చాలా మంచి నటీనటులు తమ తమ పాత్రల్లో విజృంభించారని, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న గ్రాఫిక్స్ వర్క్ చివరిదశకు చేరుకుందని అతను చెప్పారు.నాగమ్మగా చేస్తున్న మంచులక్ష్మి ఎంతో రిస్క్ చేసి రెండు అద్భుతమైన పోరాట సన్నివేశాలు చేశారని, ఆ రెండు÷ట్స్ చిత్రానికి హైలెట్ అని, క్షేత్ర పాలకుడిగా ప్రత్యేక పాత్ర చేస్తున్న శివకంఠంనేని కూడా అద్భుతంగా చేశారు అని శ్రీనివాస రావు తెలిపారు.

# డీప్ ఫేక్ టెక్నాలజీ
## ఆందోళన కలిగించే
# విషయం
### - నటి కృతి సనన్ వెల్లడి



ఏఐ టెక్నాలజీ, డీప్ ఫేక్ వీడియోల గురించి హీరోయిన్ కృతీసనన్ స్పందించారు. తాజాగా ఆమె నటించిన 'తేరీ బాతో మై ఐసా ఉల్జా జియా' చిత్రం ప్రమోషన్ లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో డీప్‌ఫేక్ గురించి మాట్లాడారు. ఇది ఎంతో ఆందోళన కలిగించే విషయమని చెప్పారు. కొన్ని నెలల నుంచి సినీ సెలబ్రిటీలకు సంబంధించిన మార్ఫింగ్ వీడియోలు సంచలనం సృష్టిస్తున్నాయి. అలాగే ఏఐ టెక్నాలజీ సాయంతో క్రియేట్ చేసిన యాంకర్‌ను కూడా చూశాం. డీప్‌ఫేక్‌ల విషయంలో టెక్నాలజీని నిందించడం తప్పు. దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఏఐని సృష్టించింది కూడా మనుషులే అనే విషయం గుర్తుంచుకోవాలి. టెక్నాలజీ అభివృద్ధి చూస్తుంటే.. భవిష్యత్తులో ఏఐ మన భాగస్వామి అయ్యే అవకాశాలు కూడా లేకపోలేదు' అని కృతి సనన్ అన్నారు. అమిత్ జోషి, ఆరాధన సాహ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం గురించి కృతిసనన చెబుతూ 'తొలిసారి ఈ కథ విన్నప్పుడు ఇది కూడా ఒక అందమైన ప్రేమకథా చిత్రం. ఎలా ఉంటుందో. ప్రేక్షకులను ఆకట్టుకుంటుందా లేదా? అనే ఆలోచనే ఉండేది. హీరో హీరోయిన్ల మధ్య కెమిసీ?ట్ర కూడా బాగుందనే అనుకున్నా. కానీ ఎప్పుడైతే నా పాత్ర ఒక రోబో అని తెలిసిందో అప్పుడు ఆశ్చర్యపోయాను. సిఫ్రా అనే రోబో పాత్రలో నేను చేసిన అల్లరి ఒక రేంజ్‌లో ఉంటుంది' అని అన్నారు. ఇదే విషయంపై మరోనటి భూమి ఫెడ్నేకర్ కూడా మాట్లాడుతూ 'ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి. మన ఫొటోలు అలా చూసుకున్నప్పుడు ఎంత బాధగా ఉంటుందో నేను ఊహించుకోలేను. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా ఉండాలంటే ప్రత్యేక చట్టాలు అమలు కావాలి' అని అన్నారు.



కోలీవుడ్‌లో మోస్ట్ బ్యాచిలర్ హీరో, హీరోయిన్ల జాబితాలో శింబు, వరలక్ష్మి శరత్‌కుమార్ ఉన్నారు. అయితే, వీరిద్దరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ మూడు నాలుగు రోజులుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. గతంలోనూ వీరిద్దరిపై ఇలాంటి వార్తలే వచ్చాయి. దీనికి బలమైన కారణం లేకపోలేదు. వీరిద్దరూ హీరోహీరోయిన్లుగా కలిసి నటించడం, సినీ నేపథ్యం కలిగిన కుటుంబాలకు చెందిన వారు కావడం, పైగా వీరి తల్లిదండ్రులు మంచి స్నేహితులవడంతో ఈ వార్తలు నిజమై ఉంటాయని భావించారు. పైగా, శింబు పుట్టిన రోజైన ఫిబ్రవరి 3న శుభవార్తను వెల్లడిస్తానని ప్రకటించారు. దీంతో వరలక్ష్మితో పెళ్లి గురించిన ప్రకటనే అయ్యింటుందని అంతా భావించారు. ఈ నేపథ్యంలో శింబు, వరలక్ష్మి ఈ వదంతులపై వేర్వేరుగా స్పందించారు. 'నేను, వరలక్ష్మి మంచి స్నేహితులం. నేను ఆమెను వివాహం చేసుకోవడం లేదు' అంటూ శింబు స్పష్టం చేస్తే.. 'శింబుకు నాకు పెళ్లి జరగడం లేదు. అతను నా స్నేహితుడు' అని వరలక్ష్మి శరత్‌కుమార్ క్లారిటీ ఇచ్చారు. దీంతో శింబు, వరలక్ష్మి శరత్ కుమార్‌ల పెళ్లి అనే వదంతులకు ఫుల్‌స్టాఫ్ వారిద్దరే పెట్టేశారు. ఇక వీరిద్దరూ నటులుగా బిజీబిజీగా ఉన్నారు. రీసెంట్‌గా వచ్చిన 'హను-మాన్' (ఊజీనిబీ-ఓజీని) సినిమాతో వరలక్ష్మి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకుంటే.. కాస్త గ్యాప్ తర్వాత శింబు హీరోగా వరస సినిమాలు చేస్తున్నారు. శింబు హీరోగా యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ నిర్మించనున్న చిత్ర ఫస్ట్ లుక్‌ని తాజాగా విడుదల చేశారు. ఇక పెళ్లి అనే విషయంలోకి వస్తే.. వీరిద్దరి విషయంలోనూ పెళ్లి వార్తలు ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. మరీ ముఖ్యంగా శింబు విషయంలో నిశ్చితార్థం వరకు వెళ్లి.. పెళ్లి ఆగిపోయిన రోజులున్నాయి. హీరోయిన్ హన్సిక తో శింబు పెళ్లి వ్యవహారం ఏమైందో అందరికీ తెలిసిందే. అలాగే ఇంకో ఇద్దరు ముగ్గురు హీరోయిన్ల పేర్లు కూడా శింబు విషయంలో ఆ మధ్య బాగా వినిపించాయి. వరలక్ష్మి విషయానికి వస్తే హీరో విశాల్ తో ఆమె పెళ్లి కూడా దాదాపు పీటల వరకు వెళ్లి ఆగిపోయింది. ఇప్పుడు కొత్తగా శింబు అంటూ ప్రచారాలు మొదలయ్యాయి. అయితే ఇద్దరూ వెంటనే స్పందించి.. ఆదిలోనే ఈ వార్తలకు బ్రేక్ వేశారు.

# శింబు,వరలక్ష్మి పెళ్లిపై ర్యూమర్స్

# నా సినిమా చూడండి
## - ఏడుస్తూ వేడుకున్న సోహెల్



బిగ్ బాస్ ఇంట్లోకి వచ్చి బాగా పాపులర్ అయిన సోహెల్ సినిమా 'బూట్ కట్ బాలరాజు' విడుదలైంది, ఈ సినిమాతో అతను నిర్మాతగా కూడా మారాడు. శ్రీనివాస్ కోనేటి ఈ సినిమాకి దర్శకుడు, ఇందులో మేఘలేఖ కథానాయకురాలు, ఇంకో బిగ్ బాస్ ఫేమ్ సిరి హనుమంత్ కూడా ఇంకో కథానాయికగా కనపడుతుంది. కమెడియన్ సునీల్ ఈ సినిమాలో ఒక ముఖ్య పాత్రలో కనపడగా, ఇంద్రజ ఇంకో ముఖ్యపాత్రలో కనపడింది. ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. అయితే ఈ సినిమాకి అటు విమర్శకుల నుండి గానీ, ఇటు ప్రేక్షకుల నుండి గానీ అంత స్పందన లభించలేదు. ఒక మల్టిప్లెక్స్ లో ఈ సినిమా చూడటానికి సోహెల్ వచ్చాడు. సినిమా అయ్యాక బయటకి వచ్చి కళ్ళనీరు పెట్టుకొని తన సినిమా చూడమని అందరికీ విజ్ఞప్తి చేసాడు. 'బిగ్ బాస్ లో వున్నప్పుడు వేలకొద్దీ కామెంట్స్ సోహెల్, సోహెల్ అంటూ పెట్టారు కదన్నా. ఇప్పుడేమైంది అన్నా, అందరూ వెళ్లండన్నా నా సినిమాకి, చూడండి అన్నా నా సినిమాని,' అని వేడుకుంటూ కళ్లనీళ్లు పర్యంతం అయ్యాడు. పక్కనే వున్న అవినాష్ సోహెల్ ని ఊరడిస్తూ కనిపించాడు. ఒక మంచి సినిమా తాను తీసాను అని, కుటుంబ సభ్యులు అందరితో చూసే విధంగా తన 'బూట్ కట్ బాలరాజు' సినిమా ఉంటుందని, అందుకే అందరూ వెళ్లి చూడాలి అని వేడుకున్నాడు. 'ముద్దు పె÷-టటె సీన్స్ చేసి చూపించాలా,' అని వాపోయాడు. తాను అలంటి సినిమా చెయ్యలేదని, చెల్లితోటి, అక్కతోటి, తమ్ముడు, చిన్నపిల్లలతో చూసే సినిమా చేశాను అని, అలాగే ఈ సినిమాకి ఉన్నదాంట్లో ఎంత చెయ్యాలో అంత చేసాను అని చెప్పుకొచ్చాడు. కంటెంట్ వున్న సినిమాని ఎలాగు ఎంకరేజ్ చేస్తారు, అలాగే తన సినిమాని కూడా చూడాలని చెప్పుకొచ్చాడు. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో అందరూ థియేటర్ కి వెళ్లి తన సినిమా చూడాలని ఏడుస్తూ విజ్ఞప్తి చేసాడు. పక్కన వున్న అవినాష్ శనివారం, ఆదివారం వీకెండ్ వస్తోంది, అందరూ చూస్తారు నీ సినిమాని అని సోహెల్ ని సముదాయించాడు.

# ఎవరి కోసం ఉచితాలు - లబ్ధి పొందేదెవరు

- సంక్షేమ పథకాలంటే ఉచితాలేనా.?
- అసలైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా.?
- పథకాల రూపకల్పనలో కేవలం పేదలకు మాత్రమే అనే నిబంధనలను పొందుపర్చాలి
- పేదలకు అందాల్సిన పథకాలను అనర్హులు దోచుకుంటున్నారు
- పథకాల అమలుకు ముందు అర్హులైన పేదలను గుర్తించాలి
- వందల ఎకరాల భూములు, ట్రాక్టర్, బైక్, కారు, ఉన్నవారు కూడా నిరుపేదల జాబితాలో కొనసాగుచు..
- సంక్షేమ పథకాల ఉద్దేశాలు రూపురేఖలు, మారిపోయయా.?
- నేడు సంక్షేమ పథకాలు కేవలం ఓటు బ్యాంక్ పథకాలుగా మారిపోయయా.?






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నాడు సంక్షేమం అంటే తిండి లేని పేదలకు రేషన్ తో తిండి పెట్టడం.. సంక్షేమం అంటే పేదలకు మంచి వైద్యం అందించడం.. సంక్షేమం అంటే పేద విద్యార్థులకు మంచి విద్య అందించడం.. కాని నేడు సంక్షేమ పథకాల అర్థాలు, రూపు రేఖలే మారిపోయాయి. సంక్షేమ పథకాల మాటున ఉచితాలకు తెరలేపి తమ ఓటు బ్యాంక్ ను పధిలం చేసుకునే ఒక పెద్ద కుట్ర. అయితే వీటితో కూడా ప్రజలకు కొంత మేరకు మంచి జరగవచ్చు అనుకున్నను, ఉన్న డబ్బంతా ఊడ్చి ఉచితాలకే పెట్టేస్తే అభివృద్ధి సంగతేంటని జనాలు ప్రశ్నిస్తున్నారు. సంక్షేమం అంటే అయిదు వేల కోట్లతో ప్రాజెక్ట్ కడితే లక్షమంది రైతులకు నీరు వస్తుంది, పది లక్షల కూలీలకు ఉపాధి కలుగుతుంది. లేదా అదే అయిదు వేల కోట్లను పదిలక్షల మందికి పదివేలు చొప్పున అయిదు సంవత్సరాలు ఇవ్వొచ్చుఅభివృద్ధి కోసం ప్రాజెక్ట్ కట్టడానికి సమయం పట్టినా అది యాభై సంవత్సరాలు ఉంటుంది. అదే ఓట్ల కక్కుర్తితో ప్రజలను మభ్యపెట్టి సంక్షేమం వైపు చూస్తే ఐదేళ్లలో అవిరిపోతుంది. ప్రజలు స్వార్థంతో సంక్షేమాలకు కాకుండా స్ఫూర్తితో సమాజం మీద నమ్మకంతో ఆలోచిస్తేనే వారికివ్ సమాజానికి దీర్ఘకాలిక ప్రయోజనాలు. ఒనగూరుతాయి. ఒక కుటుంబానికి లేదా కుటుంబ సభ్యులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ద్వారా ఎన్ని రకాల రాయితీలు, పథకాలు, ప్రయోజనాలు, సబ్సిడీలు, రిజర్వేషన్ లు అందుతున్నాయి అనే సమాచారాన్ని తెలుసుకోవడానికి ప్రభుత్వాలు దృష్టి సారించడం లేదు.రాష్ట్రాభివృద్ధి పథకాలు కాకుండా ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం వలన ప్రభుత్వం స్థిరత్వాన్ని కోల్పోతుంది. మన దేశంలో పేదరికాన్ని సరిగ్గా అంచనా వేసే వ్యవస్థ నేటి వరకు అందుబాటులో లేదు. వందల ఎకరాల మాగాణి భూమి, ట్రాక్టర్, స్కూటర్ , కారు ఉన్న వారు కూడా పేదవారే, అలాగే వీరికి తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డుతో పాటు అన్ని ప్రభుత్వ సబ్సిడీ లు లభిస్తాయి. అలాగే కొంత మంది వ్యాపారులు ఆస్తులు బాగానే సంపాదిస్తు కోట్లు వెనకేసుకున్నను వీరు పేదవారిగా, నిరుపేదలుగా చలామణి అవుతున్నారు. ఇలా ప్రజా ధనాన్ని ఉచితాలు, సబ్సిడీల రూపంలో అనర్హులైన పేదవారు దోచుకుపోతున్నారు. దీంతో మౌలిక రంగాలైన విద్య, వైద్యం, రవాణా వంటి విభాగాలలో ఆర్థికలోటు ఏర్పడి ఉచితంగా అందవలసిన ఈ సేవలు నీరు కారిపోతున్నాయి దీంతో రాష్ట్ర, దేశాభివృద్ధి కుంటుపడుతోంది. ఇంతేకాక ఈ సబ్సిడీ వితరణలో ఎంతో అవినీతి చోటు చేసుకుంటోంది. వంద రూపాయల సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుంటే అందులో ఇరవై రూపాయలు మాత్రమే పేదవారికి చేరుతోంది. మిగితాదంతా అవినీతికే సరిపోతుంది. ఈ వృధాను అరికట్టే సత్తా ఏ ప్రభుత్వానికి లేదు. ఒక ప్రభుత్వం రేషన్ కార్డులు తీసేస్తే తరువాత వచ్చే ప్రభుత్వం మళ్ళీ ఇస్తుంది. ప్రస్తుతం ఈ సంక్షేమ పథకాలు ఏ స్థాయికి చేరాయంటే ప్రజాధనం మొత్తం ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకు, ఈ సంక్షేమాలకే సరిపోని పరిస్థితులు దాపురించాయి. సంక్షేమ పథకాల మాటున ఉచితాల విధానము చాలా లోపభూయిష్టంగా అభివృద్ధికి గొడ్డలి పెట్టుగా మారింది. అలాగే సబ్సిడీలు అసలైన పేదలకు మాత్రమే చేరాలనే నిబంధనలను చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు ఓ చిన్న విషయాన్ని ఆలోచించాలి. ఖర్చులు, అప్పులు పెరిగి పోయినప్పుడు మనం ఎంతో జాగ్రత్తగా ఉండాలి. ఎవరికి అవసరమో వారికి మాత్రమే సహాయం అందాలి. కాని అవసరం లేని వారికి, అనర్హులైన వారికి సహాయం చేయడం వల్ల ఆర్థిక నష్టాలు జరిగి ప్రజల జీవన విధానమే చిన్నభిన్నమయో పరిస్థితికి దిగజారే ప్రమాధం లేకపోలేదు. దీనికి నిదర్శనం ఆడవాళ్ళకు ఉచిత బస్సు ప్రయాణం. ఈ పథకం అమలుతో ప్రభుత్వం నెలకి 250 కోట్లు ఆర్ టి.సీ కి చెల్లించాలి. ఆదే డబ్బుతో మహిళలకు ఉద్యోగ కల్పన మీద దృష్టి పెడితే మంచి జరిగి ఎంతో మందికి ఉపాధి దొరికేది. ప్రజలు కట్టే పన్నుల డబ్బు మౌలిక సదుపాయాలకి, సంపద సృష్టికి ఉపయోగపడాలి. కాని సమస్యల పరిష్కారానికి కాకుండా వేరే కార్యక్రమాలకు ఖర్చులు చేసి సంక్షేమం అని పేరు పెడుతున్నాం. సమస్య మూలాలపై కాకుండా ఇలా అనవసరమైన వాటి మీద కోట్లు ఖర్చు చేసినను ప్రయోజనం మాత్రం సూన్యం. గత ప్రభుత్వాల నుండి నేటి ప్రభుత్వం వరకు ప్రజల శ్రేయస్కరాన్ని, మౌళిక సదుపాయాల ఏర్పాటు, ఉపాధి వంటి అంశాలను ఎప్పుడో మరిచిపోయి కేవలం ఓటుబ్యాంక్ రాజకీయాలతో జనాలను మభ్యపెడుతు పబ్బం గడుపుకుంటున్నాయి. ఇప్పటికైన ప్రజాపాలన పేరుతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజోపయోగ కార్యక్రమాలను అమలు చేస్తు, ఉపాధి కల్పన కార్యక్రమాలతో మందడుగు వేస్తు సంపద సృష్టించి అన్ని వర్గాల ప్రజల అకాంక్షల మేరకు పాలన అందించాలని ప్రజలు ఆశాభావంవ్యక్తం చేస్తున్నారు.

## వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

### - అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్):** కరీంనగర్ పట్టణం టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 14 నుంచి 21 వరకు జరిగే శ్రీ లక్ష్మీ, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి ఇంటికి బ్రహ్మోత్సవాల వేడుకల ఆహ్వానం పత్రిక అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడ ఎటువంటి సమస్యలకు తావు లేకుండా సజావుగా బ్రహ్మోత్సవాలు జరగాలన్నారు. బ్రహ్మోత్సవాలలో ఆయా శాఖల అధికారులు వారి ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలను ముందుగానే సమీక్షించుకోవాలని వెల్లడించారు. 14వ తేదీ నాటి అధ్యయనోత్సవం నుంచి 21 నాటి శోభాయాత్రలో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ఖచ్చితమైన ప్రోటోకాల్ ను పాటించాలని సూచించారు. సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు మార్కెట్ రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ. 5 లక్షలను విరాళంగా అందించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి సభతో బిఆర్ఎస్ నేతల కళ్లు బైర్లు

### - ఘాటుగా స్పందించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ప్రియాంక గాంధీ చేతులమీదుగా మహిళలకు 500కే గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తే అడ్డుకుంటామని, నల్లబెలూన్లు ఎగురేస్తామన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇంతకన్నా దుర్మార్గం మరోటి ఉండదన్నారు. ప్రియాంక కాంగ్రెస్ అగ్రనేత అన్న విషయం కవిత తెలుసుకుంటే మంచిదన్నారు. ప్రియాంక కాలి గోటికి కూడా కవిత సరిపోదని మండిపడ్డారు. ఇంద్రవెల్లి సభ చూసిన బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక అక్కసు వెళ్ల గక్కుతున్నా రని విమర్శించారు. అందుకే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రియాంకది త్యాగాల కుటుంబం అయితే.. కవితది అమరుల త్యాగాల మీద రాజభోగాలు అనుభవిస్తున్న కుటుంబమని ధ్వజమెత్తారు.ఇంద్రవెల్లి సభ పార్టీ నిధులతో నిర్వహించాం..బీఆర్ఎస్‌లా ప్రజాధనం దుర్వియోగం చేయలేదని చెప్పారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని సొంత ఎస్టేట్ గా భావించి దోచుకున్నారని విమర్శించారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు. పదే పదే ప్రభుత్వాన్ని కూల్చేస్తామంటున్న బీఆర్ఎస్ కు ఎందుకంత అక్కసని ప్రశ్నించారు. మాజీ సీఎస్ సోమేష్ కుమార్ సాగు చేయని భూమికి రూ.14 లక్షల రైతుబంధు తీసుకున్నారు.. ఇలా కోట్లాది రూపాయల రైతుబంధు మింగిన వారెవరో కక్కిస్తామన్నారు. అసలైతన రైతులకు రైతుబంధు ఇస్తామని చెప్పారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత ఇంద్రవెల్లి సభ కోసం కాంగ్రెస్ ప్రభుత్వ నిధులు ఎలా ఉపయోగించారని కవిత ప్రశ్నించారు. ఏ హోదాలేని ప్రియాంక గాంధీని ప్రభుత్వ కార్యక్రమాలకు ఎలా పిలుస్తారని ప్రశ్నించారు. ప్రియాంక గాంధీని పిలిస్తే నిరసన తెలుపుతామని హెచ్చరించారు.

# యదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

- భక్తుల సమస్యలను వెలుగులోకి తెచ్చిన ప్రజాప్రశ్న దినపత్రిక
- ఒకరోజు లైట్లు వెలగవు, మరో రోజు నీళ్లు రావు కొండపై భక్తుల కష్టాలు
- భక్తుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆలేరు ఎమ్మెల్యే



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట కొండపై భక్తుల పడుతున్న అవస్థలను ప్రజాప్రశ్న దినపత్రిక వెలుగులోకి తీసుకురావడంతో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య స్పందించి పర్యటించారు. కొండపైన భక్తులకు కావాల్సిన మౌలిక సౌకర్యాలల్లో ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిసి కొండపైన పర్యటించి పలు విషయాలు తెలుసుకున్నారు.ఈ పర్యటన లో గత ప్రభుత్వం యాదాద్రి దేవాలయ పునర్నిర్మాణ పనులు చేపట్టగా అవి ఒక ప్రణాళిక ప్రకారం లేవన్నారు.దీని ధ్వారా భక్తులు చాలా ఇబ్బందులకు గురిఅవుతున్నారని తెలిపారు.ప్రధానంగా భక్తులు స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టాలి అంటే కొబ్బరికాయలు కొట్టే స్థలం లేదన్నారు.

ఈ సందర్భంగా కొబ్బరి కాయలు కొట్టడానికి స్థలం ఏర్పాటు చేయాలని,మెట్ల దారిలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా షెడ్డు ఏర్పాటు చేయాలని,అదేవిధంగా మూత్రశాలాలను పెంచి సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని,త్రాగు నీటి సమస్య పరిష్కారం చేయాలని,అదేవిధంగా భక్తులు నిద్రచేయడం కోసం పర్మినెంట్ హాల్ కోసం స్థలం పరిశీలించారు. దీంతో పాటు పుష్కరిణిలో నీరు ఉండేలా చూడాలని తెలిపారు.ముఖ్యంగా శానిటేషన్ పనులు సరిగ్గా చేయాలని పరిశీలిన లో అధికారులును ఆదేశించారు.


చిమ్మ చీకట్లో యాదగిరిగుట్ట మాడవీధులు
బాధ్యతారాహిత్యంగా విద్యుత్ శాఖ అధికారులు




ప్రజాప్రశ్న
యాదగిరిగుట్టపై నీటి కష్టాలు

# ప్రజల క్షేమం కోరి రాహుల్ యాత్ర

## - మోడీని ఓడిస్తేనే ప్రజలకు మేలు

### ఢిల్లీ సభలో మల్లి కార్జున ఖర్గే పిలుపు



**నయూఢిల్లీ(ప్రశ్న న్యూస్) :** మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకే రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఒకవేళ ఈ పోరాటం విఫలమైతే మోదీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు కష్టాలు తప్పవన్నారు. పార్టీలో ఏఒక్కరూ తీసుకోని సాహసోపేత నిర్ణయం రాహుల్ తీసుకున్నారని కొనియాడారు. ఈమేరకు తూర్పు ఢిల్లీలో జరిగిన 'న్యాయ్ సంకల్ప్ సమ్మేళన్' ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. యువత, మహిళలు, రైతులు, పేదలకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో రాహుల్ భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టారని ఖర్గే అన్నారు. ప్రతికూల, శీతల వాతావరణంలో ఈ యాత్ర కొనసాగుతోందన్నారు. భాజపా అన్యాయాలకు వ్యతిరేకంగా ఈ పోరాటం అని చెప్పారు. 'ప్రజాస్వామ్యాన్ని, దేశ రాజ్యాంగాన్ని రక్షించడానికి కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటానికి మద్దతు ఇవ్వకపోతే మోదీకి బానిసలుగా మిగిలిపోవాల్సి ఉంటుంది' అని ఖర్గే అన్నారు.యువతకు ఉద్యోగాలు, నల్లధనం వెనక్కి రప్పిస్తామంటూ బూటకపు హామీలతో మోదీ గద్దెనెక్కారని ఖర్గే విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడమే మోదీ గ్యారెంటీ అని ఎద్దేవా చేశారు. ఆ పార్టీకి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే.. కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షానికి చెందిన 411 మంది శాసనకర్తలపై కేసులు పెట్టి.. భాజపా జైలుకు పంపిందన్నారు.

విపక్ష పార్టీ ఎమ్మెల్యేలపై కేసులు పెట్టి ఆయా రాష్ట్రాల్లో అధికారం చేపడుతోందని దుయ్యబట్టారు. ఝార్ఖండ్‌లో ఆ పార్టీ చేస్తున్న కుటిల యత్నాలు ఎంతమాత్రం ఫలించవన్నారు. ఢిల్లీలో బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588